క్లుప్తంగా

ఖోఖో పోటీలకు సాధనశ్రీ ఎంపిక



తాడికొండ: అంతర్ జిల్లాల అండర్- 19 విభాగంలో తాడికొండ ఎస్‌వీవీ ఉన్నత పాఠశాల విద్యార్థిని మాల్యాల సాధనశ్రీ ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపాల్ పి.దేవరాజు, పీఈటీ సుంకర శ్రీనివాస్ సోమవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు కర్నూలు జిల్లాలోని నంద్యాలలో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొంటుందని చెప్పారు. విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు.

అయ్యప్ప దీక్షధారులకు అన్నదానం

ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడులోని జలపాలేశ్వరస్వామి ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ప్రతిరోజు అయ్యప్ప మాలధారులు 90 మందికి నిత్యఅన్నదానం భక్తుల, గ్రామస్తుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 41రోజుల పాటు నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమాలను ఆలయ అర్చకులు ఉమాపతిశాస్త్రి పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మంగళగిరి: కేఎల్ వర్సిటీ రోడ్డు విస్తరణ పనులలో భాగంగా విద్యుత్ సరఫరా మంగళవారం నిలిపివేయనున్నట్లు ఈఈ అక్కల సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పరిధిలోని పెదవడ్లపూడిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ ఉండదని చెప్పారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



మంగళగిరి: నగరంలోని సీకే జూనియర్ కళాశాలలో సోమవారం మాదక ద్రవ్యాల వ్యసనం .. కుటుంబంపై ప్రభావం అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీలత, ఉపాధ్యాయురాలు ఎన్.శ్వేత, బాలభవన్ జోనల్ కోఆర్డినేటర్ బి.రమేష్ పాల్గొన్నారు.

టీఎంబీ క్రికెట్ టోర్నీ విజేత గుంటూరు జట్టు

కొరిటిపాడు: ప్రముఖ ప్రైవేటు బ్యాంకు తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు (టీఎంబీ) లిమిటెడ్ 102 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బ్యాంకు రీజినల్ మేనేజర్ రాజప్పన్ ఆదేశాల మేరకు బ్రాంచి మేనేజర్ దినకర్ జేబా కుమార్ ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు నగరంలోని బీఆర్ స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ ప్రారంభించారు. గుంటూరు - విజయవాడ జట్ల ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఇందులో గుంటూరు జట్టు విజయం సాధించింది. గెలుపొందిన గుంటూరు జట్టుకు, పాల్గొన్న వారికి ఏపీ టెక్స్‌టైల్స్ అండ్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరవల్లి కోటిరావు, తిరుమల కాటన్ అండ్ ఆగ్రో ప్రొడక్ట్స్ డైరెక్టర్ కరణం పట్టాభి సీతారామారావు బహుమతుల్ని అందజేశారు.

జనవరి 3,4 తేదీల్లో ఏఎన్‌యూలో జాతీయ సదస్సు



ఏఎన్‌యూ: నాగార్జున యూనివర్సిటీలోని మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు బ్రోచర్‌ను సోమవారం వీసీ ఆచార్య పి. రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదస్సు డైరెక్టర్ ఆచార్య ఎం. త్రిమూర్తిరావు మాట్లాడుతూ 'భారతదేశంలో నిజమైన సమగ్ర అభివృద్ధి దిశగా: మహాత్మా జ్యోతిరావు పూలే భావజాలం , సామాజిక ఆచరణ ఔచిత్యం' అనే అంశంపై వచ్చే జనవరి 3, 4 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సదస్సులో పరిశోధనా పత్రాలు సమర్పించే వారు డిసెంబరు 15వ తేదీలోగా పంపాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్. స్వరూపరాణి, బాబూ జగ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ ఆచార్య కె. మధుబాబు, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బి. నాగరాజు, మహాత్మా జ్యోతిరావ్‌పూలే అధ్యయన కేంద్రం ప్రోగ్రామర్ బి. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం

- సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యం
- వైఎస్సార్ సీపీ సమన్వయకర్త సురేష్ కుమార్



నిడుముక్కలలో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న పార్టీ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్

తాడికొండ: అన్ని వర్గాలకు న్యాయం చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. నిడుముక్కలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలు నూరు శాతం అమలు ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని చెప్పారు. అవినీతిరహిత పాలనను అందించేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకురావటం జరిగిందన్నారు. కుల, మత, పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిడుముక్కల గ్రామానికి రూ.26 కోట్లు సంక్షేమ కింద విడుదల చేశామని చెప్పారు. అదే విధంగా వైద్యశాల నిర్మాణానికి రూ.కోటి 70 లక్షలు, సచివాలయానికి రూ.40 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న చంద్రబాబు ఏనాడు అయినా పేదల గురించి పట్టించుకున్నాడా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సర్పంచి మాదాసు రత్నకుమారి, యేసు రత్నం, ఎంపీటీసీ సుశీల, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటేశ్వర రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి, యార్డు చైర్మన్ చిమట పూర్ణచంద్రరావు, పార్టీ నాయకులు అత్తోట అక్కయ్య, కోట శ్రీనివాసరావు, బాకీ వెంకటస్వామి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే ప్రజలకు మేలు

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రజలకు మేలు జరిగిందని పార్టీ తాడేపల్లి రూరల్ కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని పెనుమాక సచివాలయం-2లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సచివాలయం సెక్రటరీలు రాధాకుమారి, ప్రసాద్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన ఆంధ్రప్రదేశ్‌కు ఎంత అవసరమో వివరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ తాడేపల్లి రూరల్ కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి మాట్లాడుతూ తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి అవుతారని, ఎవరు వచ్చినా ఇలాంటి అభివృద్ధి, సంక్షేమం జరగదని ప్రజలే స్వయంగా చెబుతున్నారని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా బీసీ సెల్ నాయకులు కత్తిక రాఘవరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దామేశ్వరరెడ్డి, ఎస్సీ సెల్ మంగళగిరి నియోజకవర్గ నాయకులు బొక్కా ప్రసన్న(నాని), సొసైటీ అధ్యక్షుడు మేకా శివారెడ్డి, పార్టీ నాయకులు మేకా అంజిరెడ్డి, అన్నూరు సంధ్య, మిరియాల రాంబాబు, బి.అనూరాధ, భుజంగరావు, బషీర్, తిరుమలరెడ్డి, బాణావత్ శ్రీను, లక్ష్మణ నారాయణ పాల్గొన్నారు.



పెనుమాకలో జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పేరేచర్లలో అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్, పార్టీ నాయకులు

సీఎం వై.ఎస్.జగన్ పాలనలో పేదల అభివృద్ధి

మేడికొండూరు: సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే పేదలు అభివృద్ధి చెందుతున్నారని మేడికొండూరు ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్ అన్నారు. మండల పరిధిలోని పేరేచర్ల గ్రామంలో సోమవారం తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు వై ఏపీ నీడ్స్ జగనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 90 శాతం ప్రజలకు సంక్షేమం అందిందని చెప్పారు. ప్రతి సచివాలయానికి రూ. కోట్లతో అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వంశీకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ అబ్బాస్, పార్టీ గ్రామ అధ్యక్షుడు సుభాని, సొసైటీ చైర్మన్ షేక్ గాలిబ్, కోఆప్షన్ మెంబర్ బాజి, ముత్యాల బాలస్వామి, టి.అర్జున్ రావు పాల్గొన్నారు.



ఫిరంగిపురంలో.. ప్రభుత్వ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు డి.కత్తిరేణమ్మ తదితరులు

ప్రజలకు అందుబాటులో సచివాలయాలు..

ఫిరంగిపురం: ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో సచివాలయాలు నెలకొల్పి ప్రభుత్వ పథకాలు అందేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ అన్నారు. మండలంలోని 113 తాళ్లూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సోమవారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామానికి అందిన పలు పథకాలు వివరాలు తెలియజేసే బోర్డును జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగుర వేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని చెప్పారు. పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఏఒక్కరికి సంక్షేమ పథకాలు అందలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు చేవూరి రామమోహన్ రెడ్డి, సర్పంచి చుక్కారూతు, పాలపాటి రఘు, సాంబిరెడ్డి, పి.సింగారెడ్డి, రాజగోపాలరెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, ఒ.వెంకట్రావు, కార్యదర్శి సత్యానంద్ పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్ జగన్‌ను సీఎంని చేసుకుందాం..



సంక్షేమపథకాలు అందుకున్న లబ్ధిదారులు బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

మంగళగిరి: రాష్ట్రంతో పాటు పేదలు అభివృద్ధి చెందాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. నగరంలోని 2వ గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తొలుత గాలిగోపురం వద్ద ఉన్న రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు కళావేదికలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ఆకురాతి రాజేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను ఏవిధంగా మోసం చేసిందో గుర్తించుకోవాలని కోరారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం సంక్షేమపథకాలు ఏవిధంగా ఇంటి వద్దకే అందుతున్నాయో బేరీజు వేసుకుని ప్రజలు రానున్న ఎన్నికలలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. తొలుత సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన లబ్ధిదారులకు అందిన జాబితాల బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం రెండో సచివాలయం పరిధిలోని పార్టీ జెండాను ఆవిష్కరించి ఇంటింటికి తిరిగి వారికి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవి, జిల్లా అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ జేసీఏ కన్వీనర్ ఎండీ ఫిరోజ్, తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్క వేణుగోపాలస్వామి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, నాయకులు సంకె సునీత, మల్లవరపు సుధారాణి, గుంటి రాజ్యలక్ష్మి, మేకా వెంకటరామిరెడ్డి, బెజ్జం రాజాజీ, తోట శ్రీను, కుంచాల కృష్ణ కిషోర్, గౌస్, మలక్‌బాబు, సాలి ప్రశాంత్, కురగంటి రాజేష్, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పుస్తకం ఒక మంచి స్నేహితుడు

ఎంఈఓ నాగేశ్వరరావు

తాడేపల్లిరూరల్: పుస్తకం ఒక మంచి స్నేహితుడని మండల విద్యాధికారి డి.నాగేశ్వరరావు అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ, చదువు అంటే మాకు ఇష్టం అనే విషయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారం రోజులుగా వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.లక్ష్మీ పద్మావతి, ఎం.వెంకట సుబ్బమ్మ, రహమత్ బేగం, బి.నాగరాజు, హనుమంతరావు, తాడేపల్లి గ్రంథాలయ అధికారి నాగుర్ బాషా పాల్గొన్నారు.

మంగళగిరి: గ్రంథాలయాలను వినియోగించుకోవాలని గ్రంథాలయ అధికారులు ఎంఆర్ ప్రసన్నకుమార్, ఎస్.సుధారాణి తెలిపారు. నగర పరిధిలోని మంగళగిరి శాఖ, నూతక్కి శాఖా గ్రంథాలయాలలో వారం రోజులుగా నిర్వహించిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈసందర్భంగా గత వారం రోజులుగా నిర్వహించిన పద్య, వ్యాస, వృక్తత్వ, చిత్రలేఖనం, మహిళా చట్టాలపై అవగాహన కార్యాక్రమాలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు పంపిణీ చేశారు. నూతక్కి గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అతిథులుగా డీఎస్‌కే శర్మ, బి.నాగకుమారి, గ్రామ కార్యదర్శి వీవీ సత్యనారాయణ, జెడ్పీ హైస్కూలు హెచ్‌ఎం బి.రాజీవ్ రతన్, వీఆర్‌ఓ టి.శ్రీనివాసరావు, వల్లూరు భారతి, జొన్నల బ్రహ్మానందరెడ్డి, జొన్నల శివరామిరెడ్డి, గ్రంథాలయాల అధికారులు పి.కృష్ణ, వై.నరసింహారావు, ఎస్.ఆరోగ్యం, గఫూర్, దాసు, నసీమా, సుమతి, వంశీ, నజీర్ పాల్గొన్నారు.

దుగ్గిరాలలో..

తాడేపల్లిరూరల్: దుగ్గిరాలలోని డాక్టర్ కొత్త రఘురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రంథాయల వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా ఇన్‌సాన్ గ్యాస్ కంపెనీ అధినేత గద్దె వాసు హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు. సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. మంచి పుస్తకం స్నేహితుడి వంటిదని వివరించారు. మనలో విజ్ఞానం, అధ్యాయం, ఆలోచన పెరగాలంటే కచ్చితంగా పుస్తకాలు చదవాల్సిందేనని విద్యార్థులకు వివరించారు. అనంతరం వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ టి.రాఘవరెడ్డి, వై.పూర్ణచంద్రరావు, సరళాదేవి, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి బి.రాంబాబు పాల్గొన్నారు.

తాడికొండ: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. సోమవారం చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎస్‌వీవీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పి.దేవరాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నార్త్ పాఠశాల హెచ్‌ఎం నూతక్కి ప్రమీల, గ్రంథాలయాధికారి జి.శ్రీనివాసరావు, ఏబీ నాగమల్లేశ్వరి, చింతల భాస్కరరావు, కందుల గోపాలరావు, జె.సుబ్బారెడ్డి, డి. నాగేశ్వరరావు, ఎన్.అప్పారావు పాల్గొన్నారు.



మంగళగిరిలో మాట్లాడుతున్న గ్రంథాలయ అధికారి సుధారాణి, వేదికపై గ్రంథాలయ సంచాలకుడు ప్రసన్నకుమార్



తాడికొండలో బహుమతులు ప్రదానం చేస్తున్న అతిథులు

నిడుముక్కలలో..

బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తాడికొండ మండలం నిడుముక్కలలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, హోం సైన్స్ కళాశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు, బాలల హక్కులపై ప్రొఫెసర్ డాక్టర్ బిల్కిస్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బోధనా సిబ్బంది డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ అమృత పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

ఫిరంగిపురం: మండలకేంద్రంలోని గాలిబాలి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఎంఈఓ-2 పి.రవికాంత్ ముఖ్యఅతిథిగా హాజరై అందజేవారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జి పి.జేమ్స్, పుస్తక పంపిణీ నిర్వాహకులు దీవి కృష్ణమూర్తి, సైదాసాహెబ్, పోతురాజు, సెయింట్‌ఆన్స్ ఇంగ్లిష్‌మీడియం, తెలుగుమీడియం, జెడ్పీ పాఠశాల అల్లంవారిపాలెం విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం

మేడికొండూరు: గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని మేడికొండూరు జెడ్పీటీసీ కందుల సిద్ధయ్య అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ మండల పరిధిలోని విద్యార్థులు ఖాళీ సమయాల్లో గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలు చదవాలన్నారు. దీనివల్ల జీవన విధానంపై అవగాహన పెరుగుతోందన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి సుధారాణి పాల్గొన్నారు.



తాడేపల్లి శాఖా గ్రంథాలయంలో విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎంఈఓ నాగేశ్వరరావు



నిడుముక్కలలో అవగాహనా ర్యాలీ నిర్వహిస్తున్న హోం సైన్స్ కళాశాల విద్యార్థులు



ఫిరంగిపురంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ-2 రవికాంత్



దుగ్గిరాలలో విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న దృశ్యం

కేఎల్‌యూలో జాతీయస్థాయి అధ్యాపకుల సదస్సు



సదస్సుకు హాజరైన వివిధ రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులు

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో జాతీయస్థాయి అధ్యాపకుల సదస్సు సోమవారం నిర్వహించారు. నిర్వాహకులు డాక్టర్ ఎస్.అరుణ మేత మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు ఏఐసీటీఈ ఆర్థిక సహకారం అందించినట్లు చెప్పారు. సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాలలోని పలు విద్యాసంస్థల నుంచి అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. వరంగల్ ఎన్ఐటీ నుంచి ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సతీష్, డాక్టర్ రాజేష్‌కుమార్, డాక్టర్ కె.తుంగరాజు, రూర్కీ ఐఐటీ నుంచి డాక్టర్ కౌశిక్ పరిదా, కడప యోగి వేమన విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ ఎం .వి.శంకర్, హైదరాబాద్ నానోసోల్ నుంచి డాక్టర్ ఎం.శంకర్‌రావు, ఎండీఎఫ్ ట్రానిక్స్ సీఈఓ రామకృష్ణ ప్రసంగించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎ.వి.ఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, డీన్ ఆర్ అండ్ డీ డాక్టర్ జయకుమార్‌సింగ్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుమన్, ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వివేకానందన్ వెంకటేశ్వరన్, అసోసియేట్ డీన్ అకడమిక్స్ డాక్టర్ అరవిందన్ అళగర స్వామి పాల్గొన్నారు.

కార్తిక సందడి



శివాలయంలో స్వామి దర్శనానికి క్యూలైన్‌లో వేచిఉన్న భక్తులు

మంగళగిరి: నగరంలోని గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి(శివాలయం)లో కార్తిక సందడి నెలకొంది. కార్తిక మాసం తొలి సోమవారం కావడంతో తెల్లవారుజాము నుంచే స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి శివాలయంలో కార్తిక దీపాలు వెలిగించి స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈఓ ఏ రామకోటిరెడ్డి, ట్రస్ట్ బోర్డు చైర్‌పర్సన్ నేరెళ్ల లక్ష్మీ రాధిక, సభ్యులు అద్దంకి వెంకటేశ్వర్లు, కొల్లి ముసలారెడ్డి, కొల్లి బాబూరావు భక్తులకు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు తెలకపల్లి మహేష్ శర్మ పూజలు నిర్వహించారు.



కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

సహకార వ్యవస్థ బలోపేతానికి చర్యలు

తెనాలిటౌన్: సహకార సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రైతులకు సహకార సంఘాల ద్వారా రుణాలు ఇస్తున్నట్లు డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి పి.నిర్మల తెలిపారు. జాతీయ సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా రూరల్ మండలం కొలకలూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సొసైటీ) వద్ద సోమవారం సహకార జెండాను డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి నిర్మల ఆవిష్కరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి సహకార గీతాన్ని ఆలపించారు. అనంతరం కార్యాలయంలో జరిగిన సభకు సొసైటీ సీఈఓ వెంకటకృష్ణారావు స్వాగతం పలికారు. సభలో డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి నిర్మల మాట్లాడుతూ భారత దివంగత ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు సహకార వారోత్సవాలను గత 70 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సహకార సంఘాల ద్వారా జనరిక్ మెడికల్ షాపు, కామన్ సర్వీస్ సెంటర్‌లను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. పెట్రోల్ బంక్ నిర్వహణకు స్థలం చూపినట్లయితే సొసైటీ ద్వారా బంక్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కేంద్రంలో సహకార శాఖను ఏర్పాటు చేసి సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సబ్ డివిజన్ కో-ఆపరేటివ్ అధికారి టి.శోభన్ బాబు, తెనాలి కార్యాలయ సూపరింటెండెంట్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ సురేష్‌కుమార్, సీనియర్ ఇన్‌స్పెక్టర్‌లు నాగూర్ బాయి, రాజు, ప్రసాద్, జూనియర్ ఇన్‌స్పెక్టర్లు అన్వార్ హుస్సేన్, శ్రవ్య, సొసైటీ సీఈఓ కృష్ణారావు, సొసైటీ డైరెక్టర్లు దాది జ్యోతి, డక్కుమళ్ల నయోమి, రైతు తులాబంధుల చిన్న చిట్టిబాబు పాల్గొన్నారు.

ప్రకటన

[illegible]

పి. రామమోహనరావు, దాము లక్ష్మణ కుమార్, ఎ.రాజరాజేశ్వరి. అడ్వకేట్స్.
డోరు నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11, సెల్: 9392114922